



భీమవరం పట్టణంలో ప్రజా సమస్యలను ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని పరిష్కరిస్తామని మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. భీమవరం పట్టణ ప్రజలకు.. మునిసిపాలిటీకీ మధ్య ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా వారధిగా నిలిచింది. బుధవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటలకు వరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తమ సమస్యలను ఆంధ్రజ్యోతి ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుధ్యం, డ్రెయిన్లు, రహదారులు, మంచినీరు, కుక్కలు, దోమలు మొదలైన సమస్యలను, తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. వీటి పరిశీలించి సత్వరం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంఈ త్రినాథరావు, డీఈ అప్పలరాజు, ఏసీపీ ఎ.శ్రీలక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు ఉన్నారు.

– భీమవరం టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) :

సమస్యలను సత్వరం పరిష్కరిస్తాం



భీమవరం మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి హామీ

ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన



ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్‌లో వచ్చిన సమస్యలపై అధికారులతో కమిషనర్ సమీక్ష

సమస్యలపై దృష్టి పెట్టాలి : కమిషనర్



ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను విభాగాల వారీగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం. పట్టణంలో పారిశుధ్యం, కుక్కలు, దోమలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. పరిష్కరించిన తర్వాత ఆ ఫొటోలు పంపించాలని అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావును ఆదేశించాం. రోడ్లు, మంచినీటి సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో వాటిని పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీర్ త్రినాథరావును, డీఈ అప్పలరాజును ఆదేశించాం. 14వ వార్డులో డ్రెయిన్‌లో నీరు వెళ్లకపోవడంపై ఫిర్యాదును పరిశీలించి, డ్రెయిన్ దగ్గర ఆక్రమణలు ఉంటే గుర్తించి నోటీసులు జారీ చేయాలని ఏసీపీ ఎం.శ్రీలక్ష్మికి సూచించామని కమిషనర్ తెలిపారు.

డ్రెయిన్ల సమస్య పరిష్కరించండి

- అయ్యగారి వీధిలో డ్రెయిన్ ఓ వైపే వుంది.. మరోవైపు నిర్మించాలి. ఉన్న చిన్న డ్రెయిన్ పూడికపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

– చందూరి కామేష్, 16వ వార్డు

- మద్దుల వారి వీధిలో డ్రెయిన్ మురుగునీరు మా ఇంటి వద్ద ఆగిపోయింది. దోమలు పెరిగిపోతున్నాయి. దుర్వాసన వస్తోంది.

– శేషు, 14వ వార్డు

- మా ప్రాంతంలో డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు. దోమలు విపరీతంగా పెరిగిపోయాయి.

– పాలా సత్యనారాయణ, 4వ వార్డు

- పెద్ద మసీదు టర్నింగ్‌లో డ్రెయినేజీ ఉన్నప్పటికీ పూడిక పోతోంది. తాము సొమ్ములు ఇచ్చి తీయించుకోవలసి వస్తోంది. దీనిని పరిశీలించి చర్యలు తీసుకోండి

– మహేష్, 19వ వార్డు

- 26 వార్డు సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద డ్రెయిన్‌లో పూడిక తీయడం లేదు. దీనివల్ల ఇబ్బందులు పడుతున్నాం. చెత్త అక్కడే వేస్తున్నారు. చర్యలు తీసుకోండి.

– శంకర్, 26వ వార్డు

- మారుతీనగర్ బీటీ, సీసీ రోడ్లలోనే పారిశుధ్య కార్మికులు తుడుస్తున్నారు. ఇతర ప్రాంతాలకు పిలిచినా రావడం లేదు. డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు.

– నాగేశ్వరరావు కామన, మారుతీనగర్

కమిషనర్ : డ్రెయిన్ నిర్మాణాలపై దృష్టి పెడతాం. మీ ప్రాంతాలన్నింటికి పారిశుధ్య కార్మికులను పంపించి శుభ్రం చేయించి, దోమల నివారణకు చర్యలు చేపడతాం.

- పతివాడవారి వీధిలో అమృత్ పైపులైన్ డ్రెయినేజీ కింద నుంచి ఉండడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. ముల్లంగి వారి వీధిలో ఎలిమెంటరీ పాఠశాలలో కొత్త భవనం నిర్మించి వదిలేశారు.

– శ్రీనివాసరావు, 27వ వార్డు

కమిషనర్ : పైపులైన్ మార్పునకు ఆదేశాలు ఇస్తాం. స్కూల్ భవన నిర్మాణంపై పరిశీలన చేస్తారు.

- వీరమ్మ పార్కు వద్ద డ్రెయిన్ నిర్మాణానికి టెండర్ పిలిచారు. ఏడాదైనా ఇంత వరకు నిర్మాణం చేయలేదు.

– కిశోర్, 19వ వార్డు

కమిషనర్ : నిర్మాణాలపై కాంట్రాక్టర్‌ను ఆదేశించాం. త్వరలో నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం.

- మా ప్రాంతంలో డ్రెయిన్ నిర్మాణం నిలిపివేశారు. మురుగునీరు వెళ్లక ఇబ్బందులు పడుతున్నాం.

– రామకృష్ణంరాజు, కముజువారిపాలెం

కమిషనర్ : అక్కడ అభ్యంతరం చెబుతున్న వ్యక్తితో మాట్లాడి నిర్మాణానికి చర్యలు తీసుకుంటా.

- నల్లంవారి స్కూల్ తర్వాత ఉన్న రోడ్డుకంటే డ్రెయిన్ పల్లంగా వుంది. వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నాం.

– సురేష్, 13వ వార్డు

కమిషనర్ : డ్రెయిన్‌ను పరిశీలించి, ఎత్తుకు ప్రతిపాదనలు తయారుచేసి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

తాగునీరు రావడం లేదు

- మా ప్రాంతంలో తాగునీరు సరఫరా కావడం లేదు. పాత పైపులైన్ నుంచి నీరు రాకపోవడంతో కొత్తది వేశారు. హైస్కూల్ వద్ద జాయింట్ వేశారు. పది రోజులు వచ్చాయి. తర్వాత నుంచి రావడం లేదు.

– శ్రీనివాస్, 4వ వార్డు

- మా ప్రాంతంలో మంచినీరు సక్రమంగా రావడం లేదు. తాగునీటి సమస్యను పరిశీలించి చర్యలు తీసుకోవాలి.

– సత్యనారాయణ, రామలక్ష్మణ్ నగర్

కమిషనర్ : ఈ సమస్య మా దృష్టిలో ఉంది. ఇప్పటికే అక్కడి ప్రజలు వచ్చి చెప్పారు. వేరేచోట టీమ్ పనిచేస్తోంది. అక్కడ పనిపూర్తి కాగానే సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకున్నాం. త్వరలో పరిష్కారం అవుతుంది.

కుక్కలు, దోమల బెడద అధికం



- సోమేశ్వరస్వామి ఆలయం వద్ద ఎక్కువగా వున్న కుక్కలతో మార్నింగ్ వాకింగ్ వెళ్లేవారు.. చిన్న పిల్లలు భయపడాల్సి వస్తోంది. రాత్రి వేళల్లో గుండెలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోంది.

– సీహెచ్ గౌతమి, 16వ వార్డు

- బ్యాంకు కాలనీ సమీపంలోని రెడ్డి కాలనీలో కుక్కల బెడద ఎక్కువ. చిన్న పిల్లలను బయటకు పంపాలంటే భయంగా ఉంది. దోమలు ఎక్కువగానే ఉన్నాయి.

– డి.వరలక్ష్మి, 26వ వార్డు

కమిషనర్ : కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటాం. వాటిని లేకుండా చర్యలు తీసుకుంటాం.

అభివృద్ధి పనులు చేపట్టండి

- మారుతీనగర్‌లో 22 ఏళ్ల క్రితం ఇళ్లు కట్టుకున్నాం. ఇంత వరకు రోడ్డు అభివృద్ధి చేయలేదు. దయచేసి మెటల్ రోడ్డు వేయించండి.

– పెనుమత్స సుబ్బరాజు, 7వ వార్డు

కమిషనర్ : ఈ ప్రాంత వాసులు రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు ఇచ్చారు. మా అధికారులతో వచ్చి పరిశీలించి రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటా.

శ్మశాన వాటికలో ప్రహరీ నిర్మించండి

- 22 వార్డులకు గునుపూడి హిందూ శ్మశాన వాటిక ఒక్కటే వుంది. ఇక్కడ సౌకర్యాలు లేవు. ప్రహరీ నిర్మించాలి.

– అమనాపు వెంకటేశ్వరరావు, 18వ వార్డు

కమిషనర్ : శ్మశానం అభివృద్ధికి ప్రతిపాదనలు చేశాం. త్వరలో పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటా.

వెహికల్ షెడ్డు వల్ల ఇబ్బందులు

- మా వార్డులోవున్న మునిసిపల్ వాహనాల షెడ్డులో శుభ్రత పాటించకపోవడం వల్ల మొక్కలు పెరిగి దోమలు విపరీతంగా ఉన్నాయి. వీటివల్ల ఇబ్బందులు పడుతున్నాం. చర్యలు తీసుకోండి.

– బ్రహ్మజోశ్యుల సత్యప్రసాద్, 17వ వార్డు

కమిషనర్ : మొక్కలు తొలగించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం.

రోడ్డు పక్కన చెట్టుతో ఇబ్బంది



- గులాబి సెంటర్ సమీపంలోని రోడ్డు పక్కన చెట్టు ఎప్పుడు పడిపోతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిశీలన చేసి తొలగించాలని కోరుతున్నాం.

– సర్దార్, వ్యాపారస్తుడు

కమిషనర్ : పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం.

ఉపాధి పనులు వేగం పెరగాలి

- కలెక్టర్ నాగరాణి



భీమవరం రూరల్/భీమవరం అర్బన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పనులు వేగవంతం చేసి గ్రామాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని, జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 42 లక్షల ఉపాధి పనిదినాలు లక్ష్యంకాగా నేటి వరకు 33,29,174 పనిదినాలు కల్పించి 79.27 శాతంకాగా ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి నూరుశాతం లక్ష్యం సాధించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని అధికారులో పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రగతిలో అత్యధిక శాతంగా పాలకొల్లు ప్రథమ స్థానంలో నిలవగా గణపవరం, పెనుగొండ, వీరవాసరం, కాళ్ళ, పోడూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని అన్నారు.

- జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికుల ప్రయోజనాలు కాపాడేందుకు పెద్దఎత్తున ఈ-శ్రమ్ పోర్టల్‌లో కార్మికులను నమోదు చేయాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా జనవరి 10 నుంచి మార్చి 31 వరకు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 నిర్వహిస్తున్నామన్నారు.

నేరాల నియంత్రణకు కార్యాచరణ

- జిల్లా ఎస్పీ నయీం అస్మి



భీమవరం క్రైం : నేరాల నియంత్రణపై ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటూ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పేలా పోలీసులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. బుధవారం పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో ఆయన మాసాంతర నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలు, ఇతర కేసుల నమోదు, ఛేదనలపై సర్కిల్ వారీగా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు.



పౌల్ట్రీ ఫారం వద్ద పరిస్థితిని తెలుసుకుంటున్న తహసీల్దార్, పశువైద్యాధికారి

బాదంపూడిలో బర్డ్ ఫ్లూ

బాదంపూడిలో బర్డ్‌ఫ్లూ బయటపడింది. తమ పౌల్ట్రీలో మూడు లక్షల కోళ్లకు రెండు లక్షల పది వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ సమయంలో రుణాలు కట్టాలని బ్యాంకు అధికారులు మీద ఒత్తిడి చేస్తున్నారు. దీనిపై ఏం చేయాలో అర్థం కావడం లేదని ఉంగుటూరు మండలం బాదంపూడి మణికంఠ పౌల్ట్రీస్ యజమాని కొన్ని రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌కు, పశు సంవర్ధక శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు అప్రమత్తమై పౌల్ట్రీ ప్రాంతమంతా బ్లీచింగ్ చల్లించారు. నమూనాలను పరీక్షించగా బర్డ్‌ఫ్లూ బయటపడడంతో రెడ్‌జోన్‌గా ప్రకటించారు.

వైరస్ కూత..!

బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్‌తో సంక్షోభంలో పౌల్ట్రీ పరిశ్రమ

- గుడ్డు ధర ధమాల్.. పది రూపాయలకే ఫారం కోడి
- మిగిలిన కోళ్లను కాపాడుకునేందుకు లక్షల్లో ఖర్చు

తాడేపల్లిగూడెం రూరల్/తణుకు రూరల్/ఆకివీడు/పాలకోడేరు/ఉంగుటూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్‌తో పౌల్ట్రీ పరిశ్రమ సంక్షోభంలో పడింది. కోడి గుడ్డు రూ.5.50 నుంచి రూ.3.50కు పడిపోయింది. ఫారం కోడి పది రూపాయలకే లభిస్తోంది. అసలే అంతంతమాత్రంగా వున్న పౌల్ట్రీ వీటి ప్రభావాలతో మరింత కుదేలైంది. పోనీలే కొన్ని రోజులు చూద్దామనుకునే పరిస్థితి రైతులకు కనిపించడం లేదు. ఓ వైపు బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్ తమ పౌల్ట్రీలోనూ వస్తుందేమో అని భయంతో వైద్యులు చెప్పిన వ్యాక్సిన్‌లు వాడుతున్నారు. మనుషులను పెట్టి ఫారం చుట్టూ పది కిలోమీటర్ల వరకూ మందులు పిచికారి చేయిస్తున్నారు. ఈ ఖర్చు తడిసి మోపెడవుతోంది. ఈ తరుణంలో కోడి గుడ్ల, కోళ్లు కాపాడుకోలేక కొన్నిచోట్ల ఒక్కోటి రూ.10కి తెగనమ్ముకుంటున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కోటి 15 లక్షల ఫారం కోళ్లు ఉండగా వైరస్ వల్ల 40 లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. 75 లక్షల కోళ్లు మాత్రమే మిగిలాయి.

కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిన తణుకు రూరల్ మండలం వేల్పూరు కృష్ణానందం పౌల్ట్రీ ఫారం నుంచి కిలో మీటరు పరిధిలోని పరిసరాలను అధికారుల పర్యవేక్షణలో శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరం చేశారు. వేల్పూరు పరిధిలోని రెడ్ జోన్‌లోని ఐదు ఫారాల్లో కోళ్లను రాత్రికి రాత్రి వేరే చోటకు తరలించి ఫారాలను ఖాళీ చేశారు. బర్డ్‌ఫ్లూ నిర్ధారణ జరిగిన ఫారం కోళ్లను గురువారం ఖననం చేయనున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ కెశంకర్ బావనారాయణ తెలిపారు.



ఆకివీడు మార్కెట్‌లో అమ్ముతున్న చికెన్

ఆకివీడులో ధరలు పెరిగాయి

బర్డ్ ఫ్లూ కారణంగా కోళ్లు లేకపోవడంతో ఇతర జిల్లాల్లో ధరలు పెంచారు. గుంటూరు, నెల్లూరు, విజయవాడ నుంచి కోళ్లను తీసుకువస్తున్నాం. అక్కడ కూడా అధిక ధరలతో అమ్మకాలు జరుపుతున్నారు. ఈ రెండు రోజుల్లో కేజీ చికెన్‌కు రూ.20 పెరిగింది. కోళ్ళు లేకపోవడం వలనే ఈ విధంగా జరుగుతుంది. సగానికి సగం అమ్మకాలు పడిపోయాయని ఆకివీడు వీవీ బాయిలర్స్ అధినేత రవికుమార్ తెలిపారు.

- వైరస్‌ల ఉధృతి నుంచి తమ కోళ్లను కాపాడుకునేందుకు తాడేపల్లిగూడెం మండలంలోని ఓ పౌల్ట్రీ రైతు చేయని ప్రయత్నం లేదు. పది రోజులుగా కోళ్లకు నాలుగు రకాల వ్యాక్సిన్, పరిసరాల చుట్టూ రోజూ మందులు పిచికారి, లోపలికి వెళ్లే కూలీలకు ప్రత్యేక శానిటైజేషన్‌తో రూ.పది లక్షలకు పైగానే ఖర్చయింది.

బర్డ్ ఫ్లూపై వదంతులు నమ్మొద్దు : కలెక్టర్ నాగరాణి

పౌల్ట్రీ పరిశ్రమలో నెలకొన్న బర్డ్‌ఫ్లూ కారణంగా వ్యాపిస్తున్న పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ నాగరాణి ప్రజలను కోరారు. పౌల్ట్రీ ఫారాల్లో చనిపోయిన కోళ్లను శాస్త్రీయ పద్ధతిలోనే ఖననం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణకు 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయమై ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని చెప్పారు. జిల్లాలోని చెరువులు, కొల్లేరు పరివాహక ప్రాంతాలో వలస పక్షులు వచ్చే ప్రాంతాల్లో ఈ వ్యాధి ప్రబలకుండా అప్రమత్తం చేశామన్నారు. ఎలర్ట్ జోన్‌లోని ప్రాంతాలలో మినహా మిగిలిన ప్రాంతాల్లోని ప్రజలు ఉడకబెట్టిన గుడ్లు, మాంసాన్ని నిరభ్యంతరంగా వినియోగించవచ్చని కలెక్టర్ నాగరాణి తెలిపారు. అన్ని జాగ్రత్తలతో ఫిబ్రవరి 13 నాటికి వ్యాధి సోకిన కోళ్లను తొలగించి ఖననం చేయడం జరుగుతుందని చెప్పారు. బర్డ్‌ఫ్లూ ప్రభావిత ప్రాంతాల్లో కోళ్ల ఫారాలు, కోడి మాంసం, కోడిగుడ్లు అమ్మకాలు, వినియోగంపై మూడు నెలలపాటు నిషేధం విధించినట్లు తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతిబ్ కౌసర్ భానో ఆరుగొలనులో జరిగిన సమావేశంలో వెల్లడించారు.

గుడ్డా.. బ్యాడ్డా..?

- మధ్యాహ్న భోజనంలో వినియోగంపై చర్చ
- ఆ 20 గ్రామాల మినహా వాడవచ్చని డీఈవో స్పష్టీకరణ



భీమవరం రూరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): గుడ్డు తినడం మంచిదా ? కాదా ? ఇప్పుడు ఇదే చర్చ నడుస్తోంది. కోళ్లకు బర్డ్‌ఫ్లూ వైరస్ వచ్చిన ప్రాంతాల పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో కోడి గుడ్లు వేయరాదని విద్యాశాఖ స్పష్టం చేసింది. మిగిలిన ప్రాంతాల్లో యధావిధిగా వేయవచ్చని తేల్చి చెప్పింది. జిల్లాలో 1,423 ప్రభుత్వ పాఠశాలల్లో రోజుకు 80 వేల గుడ్లను ఉపయోగిస్తున్నారు. వారంలో ఐదు రోజులు నాలుగు లక్షల గుడ్లు అందిస్తున్నారు. ఇప్పటికే పాఠశాలల్లో రెండు లక్షల గుడ్లు ఉన్నాయి. వీటిని ఉపయోగించడం వల్ల ఇబ్బంది లేదని అధికారులు చెబుతున్నారు. వచ్చే వారానికి మరో నాలుగు లక్షల గుడ్లు పాఠశాలకు ఏజెన్సీలు అందజేయాలి. వీటిపై సందిగ్ధత నెలకొంది. డీఈవో నారాయణ మాట్లాడుతూ కోళ్లకు వైరస్ సోకిన వేల్పూరు పరిసర ప్రాంతాల్లో 15 కిలోమీటర్ల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో 21 రోజులపాటు గుడ్లు వేయరాదని ఆదేశించారు. మిగిలిన ప్రాంతాల్లోని యధావిధిగా వాడాలని స్పష్టం చేశారు. అలాగే వేల్పూరు పరిధిలోని 20 గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు గుడ్ల సరఫరాను నిలిపివేశారు.

సాగునీటి చెరువులకు మహర్దశ

- పంచాయతీకో చెరువు చొప్పున ఎంపిక
- అమృత్ సరోవర్ పథకం కింద నిధుల కేటాయింపు !
- ఉమ్మడి పశ్చిమలో 1,213 చెరువుల ప్రతిపాదన



తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : సాగునీటి చెరువులకు కూటమి ప్రభుత్వం చొరవతో మహర్దశ రానుంది. చెరువుల నిల్వ సామర్థ్యం పెంచే విధంగా పూడికతీత పనులు, గట్ల పటిష్ఠం, కంపచెట్లు తొలగింపు పనులు చేపట్టాలని ఉత్తర్వులు జారీచేసింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1,213 చెరువులను గుర్తించి ఆ చెరువులను ఈ అమృత్ సరోవర్ పథకం కింద నిధులు కేటాయించి అభివృద్ధి చేసే దిశగా ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. క్షేత్రస్థాయిలో అమృత్ సరోవర్ పథకం కింద పంచాయతీకి ఒక చెరువును గుర్తించే పనిలో అధికారులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు పంట చేలు మునక బారిన పడకుండా చెరువులు అభివృద్ధి చేయడం ద్వారా ఆయకట్టు చేలకు అవసరమైన నీటి వనరులు సమకూర్చేందుకు అడుగులు వేస్తోంది.

ఉపాధి హామీ పథకంతో పనులు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమృత్ సరోవర్ కార్యక్రమం ద్వారా చెరువుల అభివృద్ధి పనులు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారు. దీనిలో భాగంగా పంచాయతీలో పంట చేలకు నష్టం చేకూర్చే విధంగా మురుగు నిల్వచేయగలిగే చెరువులను గుర్తిస్తారు. ముఖ్యంగా చిన్న నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న సాగుకు నీరందించే ఒక్కో చెరువు కనీసం ఎకరా విస్తీర్ణంలో ఉండాలని, పది వేల క్యూబిక్ మీటర్ల నీరు నిల్వ ఉంచేలా పనులు చేయనున్నారు. దీనికోసం ఉపాధిహామీ పథకం నుంచి నిధులు కేటాయించనున్నారు.

దెబ్బతిన్న చెరువులకు ప్రాధాన్యం..

గత కొన్నేళ్లుగా మరమ్మతులు చేయని చెరువులు, వాటిలో వరదనీటి ఉధృతికి గండ్లుపడి సమీపంలోని వరిచేలను ముంపు బారిన పడేసే చెరువులు, నిరాదరణకు గురైన చెరువులకు ఈ పథకం ద్వారా జవసత్వాలు అందించనున్నారు.



నిప్పుల గుండం తొక్కిన భక్తులు

దెందులూరు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి):గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయంలో నిప్పులగుండం తొక్కేందుకు వేలాది మంది వచ్చారు. అమ్మవారి ఆలయ 68వ వార్షికోత్సవ పూజలు తొమ్మిది రోజులుగా జరుగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవత ప్రతిమతో నిప్పుల గుండం తొక్కి అగ్నిగుండం ప్రవేశం ప్రారంభించారు. సాయంత్రం ఐదు గంటల వరకు వేలాది మంది భక్తులు, సంతానం లేనివారు పెద్దఎత్తున నిప్పుల గుండం తొక్కారు, దెందులూరు పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాటు చేశారు.

నేత్ర పర్వం.. నరసింహుని చందనోత్సవం



ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల సుందర గిరిపై స్వయంభూగా విరాజిల్లుతున్న లక్ష్మీ నారసింహుని చందనోత్సవం భక్తులకు నేత్ర పర్వమైంది. చందనం పూతతో ఉగ్ర నారసింహుడు సేద తీరారు. కల్యాణ మహోత్సవంలో భాగంగా బుధవారం పంచామృత అభిషేకాలు, చందనోత్సవం, పూర్ణాహుతి కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. సాయంత్రం ధ్వజ అవరోహణ చేశారు.



లాంచీపై వెళుతూ పరిశీలిస్తున్న ఎస్పీ కిశోర్, పోలీస్ సిబ్బంది

పట్టిసీమ ఉత్సవాలకు బందోబస్తు పటిష్ఠంగా ఉండాలి

ఏర్పాట్లు పరిశీలించిన ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్

పోలవరం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాలలో బందోబస్తు ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు. బుధవారం ఆయన పట్టిసీమలో ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించారు. పట్టిసీమ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయానికి రాకపోకలు సాగించేందుకు గోదావరిలో ఏర్పాటు చేస్తున్న కాలిబాట ప్రాంతాన్ని ఇసుక డ్రెజ్జింగ్ ప్రాంతం, ఫెర్రీ పాయింట్, ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు, ఇసుక తిన్నెల్లో చలువ పందిళ్ల ఏర్పాట్లు పరిశీలించారు. భద్రతా ఏర్పాట్ల వివరాలను ఎస్ఐ పవన్ కుమార్ ఎస్పీకి వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ పట్టిసీమ మహా శివరాత్రి ఉత్సవాలలో భక్తులు దర్శనం చేసుకుని తిరిగి వెళ్లేవరకూ వారికి పూర్తి రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డీఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు సీఐ బాల సురేష్‌బాబు, ఆలయ ట్రస్టీ వెంకటజగన్నాధరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ నాయుడు, వెంకట్రాజు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు

బధిరుల టీ-20 క్రికెట్ పోటీలు ప్రారంభం

భీమవరం టౌన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి):బధిరులు కూడా సమాజంలో అందరితో సమానమని, వారికి సముచిత స్థానం ఉందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. భీమవరం డీఎన్నార్ కళాశాల గన్నాబత్తుల క్రీడా మైదానంలో పశ్చిమ గోదావరి జిల్లా స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ డెఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5వ రాష్ట్రస్థాయి బధిరుల (మూగ, చెముడు) టీ-20 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చెరుకువాడ రంగసాయి, అధ్యక్షుడు భూపతిరాజు మురళీ కృష్ణంరాజు, కార్యదర్శి సీహెచ్ తాతారావు మాట్లాడుతూ 9 జిల్లాల నుంచి 50 మంది బధిర క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారని, జోన్-1,2,3 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు) విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయని, గురువారం ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. కళాశాల పాలకవర్గ సభ్యులు కూనపరాజు రామకృష్ణంరాజు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, పొత్తూరి బాపిరాజు, కంతేటి వెంకటరాజు, అసోసియేషన్ సభ్యులు రాము, ఎండీ రఫీ, రాజు, రామచంద్రరావు, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



నోటి క్యాన్సర్‌పై అవగాహన

ఏలూరులో డెంటల్ కళాశాల విద్యార్థుల ఫ్లాష్ మాబ్

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : దంతవైద్యం, శస్త్ర చికిత్సలు, నోటి క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏలూరు సమీపంలోని దుగ్గిరాల సెయింట్ జోసఫ్ డెంటల్ కాలేజీ పీజీ, యూజీ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఏలూరు విజయ్‌విహార్ సెంటర్ సమీపంలోని రిలయన్స్‌మాల్ ఎదురుగా నడిరోడ్డుపై డాన్సులు చేస్తూ అవగాహన కల్పించారు. ఏమేం తింటే క్యాన్సర్ వ్యాధి బారిన పడతామో చెప్తూ చేసిన డాన్సులు అందరినీ ఆకర్షించాయి. కాలేజీ కరస్పాండెంట్ ఫాదర్ మోజెస్ మాట్లాడుతూ సిగరెట్, మత్తుపదార్థాలు, పొగాకు నమలడం వల్ల నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రదర్శన చేయడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివరాజ్ మాట్లాడుతూ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే ఎంతో ఉత్తమమన్నారు.



వడ్డీ రేట్లు తగ్గింపు !



కసరత్తు చేస్తున్న బ్యాంకులు

రుణాల పెంపుదలే ప్రధాన లక్ష్యం

గృహ నిర్మాణదారులకు ఇది శుభవార్తే

రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పునర్వైభవం !

పాలకొల్లు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): బ్యాంకు రుణాలపై వడ్డీ రేట్లు తగ్గనున్నాయి. ఈ దిశగా వాణిజ్య బ్యాంకులు కసరత్తు చేస్తున్నాయి. క్రెడిట్ డిమాండ్‌ను అంచనా వేసి రుణాలపై వడ్డీలు తగ్గించి ప్రకటన చేయడానికి మరికొన్ని రోజులు సమయం పట్టే అవకాశం ఉంది. దీనిపై ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని రుణాలు పొందే వారికి ఇది శుభవార్తే. 6.50 శాతంగా రెపో రేటును ఇటీవల రిజర్వు బ్యాంకు త్రైమాసిక సమావేశంలో 0.25 శాతం తగ్గించడంతో 6.25కు చేరింది. కొంత కాలంగా జీడీపీ వృద్ధి రేటు తగ్గడం రుణ పరపతిలో అసమతుల్యత ఏర్పడి గృహ రుణాలపై వడ్డీ రేట్లు పెరుగుతూ వచ్చాయి. పెద్దనోట్ల రద్దు, కొవిడ్ నేపథ్యంలో బ్యాంకులు కొంత మేరకు వ్యాపారాన్ని నష్టపోయాయి. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు రిజర్వు బ్యాంకు తీసుకున్న నిర్ణయంతో బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలపై వడ్డీ రేట్లు తగ్గుతాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

పాత రుణాలకు వర్తింపు

ఇప్పటికే బ్యాంకుల నుంచి తీసుకున్న గృహ, ఇతర రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఫ్లోటింగ్ వడ్డీ రేట్లపై రుణాలు తీసుకున్న రుణగ్రహీతలకే ఇది వర్తిస్తుందని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి. ఫిక్స్‌డ్ వడ్డీ అంటే ఉదా హరణకు రుణం తీసుకున్న సమయంలో ఎనిమిది శాతంగా ఉంటే అదే వడ్డీ ఈఎంఐలు పూర్తయ్యే వరకూ వర్తిస్తుంది. ఫ్లోటింగ్ రేటులో రుణాలు పొందితే బ్యాంకుల వడ్డీ పెరిగితే పెరు గుదల వడ్డీ, తగ్గితే తగ్గుదల ఉంటుంది. కాబట్టి ఫ్లోటింగ్ రుణగ్రహీతలకే లబ్ధి కలుగుతుంది.

ఈఎంఐ మారదు

బ్యాంకులు రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించి నప్పటికీ రుణగ్రహీతలు నెల నెలా చెల్లించే కిస్తీలలో ఏ విధమైన మార్పు ఉండదని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. నెల నెలా చెల్లించే ఈఎంఐ మొత్తంలో తగ్గించిన మేరకు వడ్డీ మినహాయించి మిగిలిన మొత్తం అసలులో జమ చేస్తారు. రుణ చెల్లింపులు పూర్తయ్యే సమయంలో ఈఎంఐ తగ్గుతాయి. రెపో రేటు తగ్గించడంతో బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తా యని, దీనితో గృహ రుణాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఇసుక లభ్యత మెరుగు పడటం, భవన నిర్మాణ సామగ్రి అందుబాటు ధరలలో ఉండటం, బ్యాంకులలో వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉండటంతో నిర్మాణ రంగం ఊపందుకుంటుందని పరిశీల కులు అంచనా వేస్తున్నారు.

పశ్చిమలో రుణగ్రహీతలు

పశ్చిమ గోదావరిలో బ్యాంకుల ద్వారా 60,249 మంది రూ.1,241.24 కోట్ల వ్యక్తిగత రుణాలు తీసుకున్నారు. ప్రాధాన్యత రంగంలో 5,120 మంది రూ.106.29 కోట్లు గృహ రుణా లుగా పొందారు. కమర్షియల్, అపా ర్టుమెంట్‌లు రియల్‌ఎస్టేట్, ఇండస్ట్రీయల్ తదితర విభాగాల్లో 10,076 మంది రూ.677.01 కోట్ల రుణాలు తీసుకున్నట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ నాగేంద్రబాబు తెలిపారు.

స్టాక్ మార్కెట్‌కు ట్రంప్ షాక్‌లు



20 రోజులుగా మార్కెట్ పతనం

జిల్లావాసుల పెట్టుబడులు రూ.100 కోట్లపైనే ఆవిరి

ఆందోళనలో మదుపుదారులు

నరసాపురం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): అగ్రరాజ్యం అమెరికా వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించి అక్కడ ఉద్యోగం చేయాలని కలలు గన్న జిల్లా వాసుల ఆశల్ని ట్రంప్ అడియాశలు చేశారు. ఆయన తీసుకున్న నిర్ణయాలతో అమెరికా వెళ్లిన చాలామంది తిరిగి వెనక్కు రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంతటితో ట్రంప్ ప్రభావం ఆగలేదు.. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, జారీ చేస్తున్న ఉత్తర్వులు , విధిస్తున్న సుంకాల దెబ్బకు జిల్లాలోని మదుపుదారులు పెట్టుబడులు రోజురోజుకు ఆవిరైపోతున్నాయి. స్టాక్ మార్కెట్ ఇండెక్స్ రోజు రోజుకు కిందకు దిగితుండటంతో మదుపు దారుల పెట్టుబడులన్నీ కరిగి పోతున్నాయి. గడిచిన 20 రోజుల్లో జిల్లావాసుల పెట్టుబడులు దాదాపు రూ.100 కోట్లుపైనే పతనమైనట్లు అంచనా.. దీంతో చాలా మంది ఇన్వెస్టర్లు అయినకాడికి అమ్ముకుని నష్టాలను మూట కట్టుకుంటు న్నారు. రాష్ట్రంలోనే స్టాక్ మార్కెట్ పెట్టుబడుల్లో జిల్లా అగ్రగామిగా నిలిచింది. గడిచిన నాలుగేళ్ల నుంచి మార్కెట్ దూసుకు పోతుండటంతో జిల్లావాసులు మంచి లాభాలను చవిచూశారు. బ్యాంకు వడ్డీలు తగ్గడం, రియల్ ఎస్టేట్, ఇతర రంగాలు కుదేలవ్వడంతో సామాన్య, మధ్య తరగతితో పాటు ఉద్యోగులు మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతూ వచ్చారు.దానికి తగ్గట్టుగానే లాభాలను రుచి చూశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తీసు కుంటున్న నిర్ణయాలు పారిశ్రామిక రంగాన్ని మరింత ముందుకు తీసుకెళతాయన్న నమ్మకంతో అన్ని రంగాల షేర్లను కొంటూ వచ్చారు. అత్యధికంగా భీమవరం, నరసాపురం, పాలకొల్లు, తణుకు, టీపీ గూడెం, పెనుగొండ, ఆకివీడు తదితర ప్రాంతాలకు చెందిన ఎక్కువ మదుపు దారులు మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టారు.

ట్రంప్ రాకతో భారీపతనం

నాలుగు నెలల నుంచి తీవ్ర ఒడిదుడుకులు చూస్తు వస్తున్న స్టాక్ మార్కెట్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తరువాత ఎక్కువ స్థాయిలో పతనమైంది. గడిచిన 20 రోజుల నుంచి ఇండెక్స్ సూచిక రెడ్‌మార్క్‌నే చూపిస్తూ పతనమయ్యాయి. దీంతో మదుపుదారులు భారీగా నష్టపోయారు. ఏక్షణంలో ట్రంప్ ఏ నిర్ణయం తీసుకుంటారో అన్న భయం మదుపుదారుల్లో నెలకొంది. దీంతో రానున్న రోజుల్లో మార్కెట్ మరింత పతనం అవుతుందన్న భయంతో కొందరు మదుపుదారులు అయినకాడికి అమ్మకాలకు దిగారు. మరికొందరు నష్టాలను మూటగట్టుకోలేక వేచిచూచే ధోరణిలో పడ్డారు.



దివ్యాంగులకు రైల్వే గుడ్‌న్యూస్

ఆన్‌లైన్‌లోనే పాస్‌లకు దరఖాస్తు

నరసాపురం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి):దివ్యాంగులు రైల్వేపాస్ పొందాలంటే ఇప్పటి వరకు అనేక వ్యయ ప్రయాసలు పడాల్సి వచ్చేది. జిల్లా కేంద్రం, లేదా ప్రధానస్టేషన్‌కు వెళ్లి దరఖాస్తు చేసు కోవాల్సిందే. వీటిని పరిశీలించిన తరువాత ఎప్పటికో పాస్ జారీ అయ్యేది. మళ్లీ దీని కోసం ప్రత్యేకంగా వెళ్లాల్సి వచ్చేది. దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రైల్వేశాఖ వారికి ఈ ఏడాది తీపికబురు చెప్పింది. ఇంట్లో లేదా మీసేవ కేంద్రాల్లో నేరుగా రైల్వేపాస్‌కు దరఖాస్తు చేసుకునే విధంగా కొత్త స్టాఫ్‌వేర్‌ను తీసుకొచ్చింది. ఇందుకు ఆన్‌లైన్‌లో హెచ్‌టీటీపీ దివ్యాంగ జనిధి ఇండియన్ రైల్వే జీవోవీఎన్ వెబ్‌సైట్‌లోకి నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందులోనే యూనిక్ డిజెబులిటీ ఐడీ కార్డు మంజూరు చేస్తారు.కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ముందుగా తన పేరు, ఆధార్, సెల్ నెంబర్ ఎంటర్ చేసి రిజిస్టర్ చేసుకోవాలి.లాగిన్ అయిన తరువాత వచ్చిన ఓటీపీ నెంబర్‌ను ఎంటర్ చేస్తే సరిపోతుంది. వివరాలన్నీ పొందపర్చిన తరువాత వీటిని రైల్వే అధికారులు పరిశీలించి పాస్ జారీ చేస్తారు. ప్రస్తుతం జిల్లాలో 27 వేల మంది పైనే దివ్యాంగులు ఉన్నారు. వీరిలో 30 శాతం మంది కూడా పాస్‌లు తీసుకోవడం లేదు.



కళల రారాజు



భీముని పాత్రలో హనుమంతురావు

ఎందరో మహానుభావులు.. అందరికి వందనాలు అన్నారు పెద్దలు.. పల్లెటూర్లలో పుట్టి దేశవ్యాప్తంగా ఖ్యాతి చాటిన మహనీయులు ఎంతో మంది ఉన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం బోడపాడు గ్రామానికి చెందిన సరస్వతుల హనుమంతురావు ఆ కోవలోకే వస్తారు. కళలపై ఉండే అభిమానంతో చిన్ననాటి నుంచి చదువుతోపాటు మృదంగం, ఘటం (కుండపై వాయిద్యం)లపై పట్టు సాధించారు. ఇప్పటి వరకూ ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. మరెన్నో అవార్డులు పురస్కారాలు అందుకున్నారు. అంతేకాదు.. ఏకపాత్రాభినయంలో విభిన్నమైన పౌరాణిక పాత్రలు వేసి మెప్పించారు. అంతర్జాతీయ కళాకారుడిగా పేరు గడించారు. తన జీవితం కళలకే అంకితం అంటున్న హనుమంతురావు కళాప్రస్థానంపై ప్రత్యేక కథనం..

30 ఏళ్లుగా కళలతోనే జీవితం

మృదంగ కళాకారునిగా వేల ప్రదర్శనలు

అంతర్జాతీయంగా గుర్తింపు

ఏకపాత్రాభినయంలో అద్భుత ప్రతిభ

కళా సేవకుడు హనుమంతురావు

పెంటపాడు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి)

హనుమంతురావు 1965 జూన్ ఐదో తేదీన పెంటపాడు మండలం బోడపాడులో జన్మించారు. తండ్రి సరస్వతుల వెంకటేశ్వర్లు(బుచ్చన్న). ఈయన బోడపాడు గ్రామానికి 15 సంవత్సరాలపాటు సర్పంచ్‌గా పనిచేశారు. తల్లి వెంకటరమణమ్మ. ఈమెకు కూడా సంగీతం, సాహిత్యం అంటే ఎంతో ఇష్టం. అంతే కాదు అందులో కొంత ప్రావీణ్యం కూడా ఉంది. అదే హను మంతురావు కళల పట్ల ఆకర్షితుడు అయ్యేలా చేసింది. బీఏ వరకూ చదువుకున్న ఈయన చిన్ననాటి నుంచే చదువుతో పాటూ కళారంగంపై కూడా ఆసక్తి కనబరుస్తూ వచ్చారు. అదే ఆసక్తితో టాప్ గ్రేడ్ మృదంగ విద్వాంసుడు, ఆల్ ఇండియా రేడియో ఆర్టిస్ట్ మహదేవ్ లక్ష్మీనారాయణరాజు వద్ద శిష్యుడిగా చేరి తన కళకు సాన పెట్టుకున్నారు. మృదంగంలో డిప్లమో చేశారు. ఘట వాయిద్యంలో సత్తా చాటుకున్నారు. హనుమంతురావు అన్న రామ నర్సింహం కూడా కార్టునిస్టుగా పనిచేస్తున్నారు.

ఏకపాత్రాభినయంలో దిట్ట

హనుమంతురావు ఒక సంగీత విద్వాంసునిగానే కాదు. ఏక పాత్రాభినయంతో ప్రశంసలు అందు కున్నారు. రామాంజనేయ యుద్ధంలో ఆంజనేయ పాత్ర అంటే ఎంతో ఇష్టం. ఆంజనేయుడి పాత్రలో ఎంతో మందిని మెప్పించిన ఈయన అభినవ ఆంజనేయ అనే బిరుదు కూడా కైవసం చేసుకున్నారు. ధుర్యోధనుడు, భీముడు, యముడు, లక్ష్మణుడు, నక్షత్రకుడు తదితర పాత్రలో ఏకపాత్రాభినేయం చేసి ఆ పాత్రలకు ప్రాణం పోశారు.



నా జీవితం కళకే అంకితం

చిన్నతనం నుంచే కళల పట్ల ఎంతో ఆసక్తి ఉండేది. అందుకే చదువుతో పాటూ మృదగం, ఘటం వాయిద్యాలలో పట్టు సాధించాను. ఇప్పటి వరుకు దేశ విదేశాలలో వేల సంఖ్యలో ప్రదర్శనలు ఇచ్చాను. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులతో పాటు నేను పుట్టి పెరిగిన గ్రామ ప్రజలందరూ నా ప్రతీ విజయంలోనూ వెన్నుదన్నుగా నిలిచారు. నా జీవితం కళలకే అంకితం. అవకాశం ఉన్నంత వరుకూ కళామ్మ తల్లికి సేవ చేస్తూనే ఉంటాను.

- సరస్వతుల హనుమంతురావు

వేలసంఖ్యలో ప్రదర్శనలు

సుమారు 30 సంవత్సరాల నుంచి కళారంగంలో ఉన్న హను మంతురావు ఇప్పటివరకూ దేశ వ్యాప్తంగా వేల సంఖ్యలో ప్రదర్శనలు ఇచ్చారు. ఎంతో మందిని మెప్పించారు. ఎన్నో అవార్డులు, సన్మాన పత్రాలను అందుకున్నారు. సంవత్సరాల కాలం నుంచి ఆనేక దేవాలయాలలో, ధార్మిక సంస్థలలో, ఆల్ ఇండియా రేడి యోలో హిందూధర్మ పరిరక్షణ కోసం అన్నమాచార్య, పురందర దాసు కీర్తలను గానం చేశారు. తిరుపతి, అన్నవరం, భద్రాచలం వంటి ప్రముఖ ఆలయాల్లో ప్రదర్శలు ఇచ్చారు. మార్థాంగిక విభూషణ, ఘటవాద్యరత్న, గాంధర్వపుష్పం వంటి బిరుదులు సాధించడమే కాకుండా కంచి ఆస్థాన విద్వాంసుడిగా గుర్తింపు సాధించారు.

అయోధ్యలో ఘట వాయిద్య ప్రదర్శన

అయోధ్య ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో తెలుగు ఉభయ రాష్ట్రాల తరఫున ఏకైక ఘట వాయిద్య కళాకారుడిగా హనుమంతురావుకు ఆహ్వానం అందింది. అయోధ్య రామ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో తన ఘట వాద్య కళను ప్రదర్శించి అందరి మన్ననలను అందుకున్నారు.

కళా దిగ్గజాలతో కచేరీలు

మంగళంపల్లి బాలమురళీకృష్ణ, నూకల చిన్నసత్యనారాయణ, నేదునూరి కృష్ణమూర్తి, టీఎన్ శేషగోపాలన్, టీవీ శంకరనారాయణ తదితరులతో కచేరీలు ఇచ్చారు. అనేక హరికథలోనూ, లలిత సంగీత కార్యక్రమాలు, 20 సంవత్సరాలుగా టీడీపీ నాదనీరాజనం తదితర కార్యక్రమాలో ఆయన పాలు పంచుకున్నారు

విదేశాలలో ప్రదర్శనలు

హనుమంతురావు స్వదేశంలోనే కాదు..విదేశాలలో కూడా తన ప్రతిభ కనపర్చారు. ఇప్పటివరకు దుబాయ్, మస్కట్, రష్యా, వెస్టిండీస్, కజకిస్తాన్ తదితర దేశాలలో తన ప్రదర్శనలు ఇచ్చి మెప్పించారు. ఇటీవల శ్రీలంకలో ఒక ప్రదర్శనకు వెళ్లారు.



శ్రీలంకలో ఒక ప్రదర్శనలో..



సాధించిన అవార్డులు



మా గ్రామానికే గర్వకారణం



హనుమంతురావు వల్ల మా గ్రామానికి ఎంతో పేరు వచ్చింది. చిన్న గ్రామంలో పుట్టి దేశ , విదేశాలలో వేల సంఖ్యలో ప్రదర్శనలు ఇచ్చారు. ఇటువంటి వ్యక్తి మా గ్రామంలో ఉండటం మా అందరికి గర్వకారణం. ఈయన ఇంకా ఎన్నో ప్రదర్శలు ఇవ్వాలి.

- పెనుమజ్జి హనుమంతురావు, బోడపాడు

శిష్యులను సిద్ధం చేస్తున్నారు



తన ప్రదర్శనలతో బోడపాడు గ్రామానికే వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి మా గురువుగారు హనుమంతురావు. తనతో పాటూ గ్రామంలో అనేక మంది శిష్యులను కూడా సిద్ధం చేశారు. కళల పట్ల ప్రతీ ఒక్కరికి ఆసక్తి కలిగేలా చేస్తున్నారు. ఆయన ప్రదర్శనలలో శిష్యులను కూడా భాగస్వామ్యం చేస్తున్నారు.

- ఆకుల నరిసింహారావు, శిష్యుడు, బోడపాడు



ఎల్.అభినవ్,ప్రశాంత్‌కుమార్,సాయివర్షిత్, షణ్ముఖ చౌదరి తనవ్‌ఆర్య, నారాయణనీరజ్, కె.త్రిశంకు

జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన విద్యార్థులు

ఏలూరు అర్బన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): తొలివిడత జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఏలూరు నగరానికి చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ పర్సంటైల్‌తో నేరుగా ఐఐటీ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన లంక అభినవ్ 99.3366 పర్సంటైల్, ఏ.ప్రశాంత్‌కుమార్ 99.3250 పర్సంటైల్‌తో టాపర్లుగా నిలిచారు. డి.అభిరామ్, కె.సోహిత్, ఎస్.కిరణ్మయి, కె.టైటస్, జి.చరణ్‌తేజ, సర్దార్ ట్రిలోచన్ సింగ్ ఉత్తమ పర్సంటైల్ సాధించారని కళాశాల డీన్ రమేష్ తెలిపారు. ఎస్ఆర్ఐ జూనియర్ కళాశాలకు చెందిన వి.సాయివర్షిత్ 99.10 పర్సంటైల్, వై.భాను కార్తికేయ 98.50, ఎం.కాశీనాగవిష్ణు 98.00, పి.సత్యసాహితి 97.53, పర్సంటైల్ సాధించారని కళాశాల సీఈవో వి.తులసీరామ్ తెలిపారు. ఎన్ఆర్ పేటలోని చైతన్య కళాశాలకు చెందిన జి.షణ్ముఖచౌదరి 99.31 పర్సంటైల్, కె.తనవ్ ఆర్య 98.62, నారాయణ నీరజ్ 98.05, కె.త్రి శంకు 98.04 పర్సంటైల్‌తో టాపర్లుగా నిలిచారని కళాశాల డీన్ రాంబాబు తెలిపారు.

భీమవరం రూరల్ : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో భీమవరంలోని తమ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను కనబరిచారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. విద్యార్థి పిజె హర్షవర్ధన్ 99.76 పర్సంటైల్‌తో మొదటిస్థానాన్ని కైవసం చేసుకోగా, సుమారు 95 మంది విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు. పిజె హర్షవర్ధన్ 99.76 పర్సంటైల్, ఏ.శివకార్తీక్ 99.74, జి.నిఖిల్‌వర్మ 99.64, కె.శివ 99.54, వియల్ఎస్‌కె కార్తీక్ 99.31, జిజిఎస్ఎం శ్రీవెంకట్ 99.18, ఎం.సాయిచరణ్ 99.03 పర్సం టైల్ సాధించారని తెలిపారు.99.5 పర్సంటైల్‌గా నలుగురు, 99 పర్సంటైల్ ఏడుగురు, 98 పర్సం టైల్‌గా 17 మంది, 95 పర్సంటైల్ పైగా 43 మంది, సాధించారని తెలిపారు.

ప్రతిభ చూపిన సాత్విక



ద్వారకాతిరుమల, 12 (ఆంధ్రజ్యోతి) : ద్వార కాతిరుమల మండలంలో పి.కన్నాపురం ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న వైరాధాకుమారి కుమార్తె బ్లెస్సీ సాత్విక జేఈఈ మెయిన్స్‌లో 99.308 పర్సంటైల్ సాధించింది. ఏలూరుకి చెందిన సాత్విక విజయవాడ శ్రీచైతన్య కళా శాలలో ఇంటర్ చదివింది.



డ్రాయింగ్‌లో అప్పనవీడు విద్యార్థులకు బంగారు పతకాలు

పెదపాడు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులో జరిగిన ఆల్ ఇండియా చిల్డ్రన్స్ ఆర్ట్ కాంపిటీషన్, అమీర్ ఆర్ట్ అకాడమీ చిత్రకళల పోటీల్లో పెదపాడు మండలం అప్పనవీడు హైస్కూల్ విద్యార్థినులు ఏడు బంగారు పతకాలు సాధించినట్లు హెచ్.ఎం తోట పుష్పావతి తెలిపారు. జీవన్ సాకేత్ (6వ తరగతి), జ్యోతిర్మయి (7వ తర గతి), గేయశ్రీదుర్గ, కావ్య (8వ తరగతి), సౌజన్య, సాయి వెంకటగణేష్ (9వ తరగతి), సీహెచ్ అక్షయ (10వ తరగతి)లను ఎంఈవోలు నరసింహమూర్తి, వెంకటరమణ అభినందించారు. వీరితో పాటు 47 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు లభించినట్టు డ్రాయింగ్ మాస్టారు రజనీకాంత్ తెలిపారు.

డెల్టా కాలువలకు 8,850 క్యూసెక్కుల విడుదల

ధవళేశ్వరం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి):వ్యవసాయ అవసరాల కోసం కాటన్ బ్యారేజ్ నుంచి డెల్టా కాలువలకు బుధవారం 8,850 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా ప్రధాన పంట కాలువకు 2,650 క్యూసెక్కులు, మధ్య డెల్టా ప్రధాన పంట కాలువకు 1,800 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టా ప్రధాన పంట కాలువకు 4,400 క్యూసెక్కులు చొప్పున జలాలు విడుదల చేస్తున్నారు.

గోదావరిలో నీటి లభ్యత 8,309 క్యూసెక్కులుగా ఉండగా నీటి మట్టం 9.60 అడుగులుగా నమోదైంది.

1,035 పోస్టులతో మెగా డీఎస్సీ



ఉపాధ్యాయ రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్ సిద్ధం

తీరనున్న నిరుద్యోగుల కలలు

ఏలూరు అర్బన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) :కూటమి ప్రభుత్వం కొలువుతీరాక ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల నోటిఫికేషన్ జారీ అయ్యేందుకు రంగం సిద్ధమవుతోంది. ఉపాధ్యాయ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ప్రాథమిక అర్హతలైన ఇప్పటికే టెట్ పరీక్ష, ఫలితాల ప్రకటన పూర్తయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో నియామకాల నోటిఫికేషన్ కోసం నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణ అనంతరం మెగా డీఎస్సీ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ జారీచేసేందుకు ప్రభుత్వం నిర్ణయించగా, ఆ మేరకు ఎస్సీ వర్గీకరణపై సిఫారసుల నిమిత్తం నియమించిన ఏకసభ్య కమిషన్ త్వరలో తన నివేదికను ప్రభుత్వానికి అందజేయనుంది. దీంతో మార్చినెలలో డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు జగన్ ప్రభుత్వం విడుదల చేయతలపెట్టిన డీఎస్సీలో ఉమ్మడి జిల్లాలో కేవలం 228 ఉపాధ్యాయ పోస్టులను మాత్రమే నోటిపై చేయాలని నిర్ణయించగా, ఈ పోస్టుల సంఖ్యను పెంచుతామని ఎన్నికల ప్రచారంలో హామీఇచ్చిన కూటమి ప్రభుత్వం ఆ మేరకు మాటను నిలబెట్టుకుంటూ ఉపాధ్యాయ పోస్టులసంఖ్యను ఏకంగా 1035కి పెంచింది. దీనికనుగుణంగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కానుంది. రాత పరీక్షల షెడ్యూల్ మార్చిలో, పరీక్షలు ఏప్రిల్ లేదా మేనెలలో, ఫలితాలు జూన్‌లో విడుదల చేసి, నియామకాలను వేసవిసెలవులుముగిసి పాఠశాలలు పునఃప్రారంభమయ్యేలోగా అంటే జూన్ 12లోగా పూర్తిచేసే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లాలో నియామకాలు ఇలా..

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మెగా డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో మొత్తం 1035 ఉపాధ్యాయ పోస్టులను నోటిపై చేయనున్నారు. ప్రభుత్వ/ స్థానికసంస్థల యాజమాన్యాల పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్‌కేడర్‌లో తెలుగు 35 పోస్టులు, హిందీ 45, ఇంగ్లీషు 79, గణితం (తెలుగు మీడియం) 37, ఫిజికల్ సైన్సు (తెలుగు) 38, బయోలాజికల్ సైన్సు (తెలుగు) 58, సోషల్ స్టడీస్ (తెలుగు) 91, ఫిజికల్ ఎడ్యుకేషన్ 179, ఎస్జీటీ (తెలుగు) 260లలో మొత్తం 822 పోస్టులు నోటిపై చేయనున్నారు. మున్సిపల్ యాజమాన్యం, ఏలూరు నగరపాలక సంస్థ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ కేడర్ తెలుగు 11, 3 పోస్టులు, హిందీ 2, 1, ఇంగ్లీషు 5, 1, గణితం 6, 2, ఫిజికల్ సైన్సు 4, బయోలాజికల్ సైన్సు 1, సోషల్ స్టడీస్ 9, 2, ఫిజికల్ ఎడ్యుకేషన్ 6, ఎస్జీటీ (తెలుగు) కేడర్‌లో 121, 36, ఎస్జీటీ ఉర్దూ మీడియంలో 3 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులను సవరించిన రిజర్వేషన్ నిబంధనల ప్రకారం మెరిట్ ఆధారంగా నియామకాలను చేపడతారు. పోస్టుల సంఖ్య, రిజర్వేషన్ నిబంధనలపై ఇంతవరకు జిల్లా విద్యాశాఖ నుంచి అధికారిక ప్రకటన లేదు.





కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి, పాల్గొన్న ఎన్నికల పరిశీలకురాలు సునీత.. బ్యాలెట్ బాక్సుల నిర్వహణపై పోలింగ్ సిబ్బందికి శిక్షణ

నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి

పీవో, ఏపీవోల శిక్షణలో కలెక్టర్

ఏలూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను నిష్పక్షపాతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత, జేసీ ధాత్రిరెడ్డిలతో కలిసి 27న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే పీవో, ఏపీవోలకు తొలి విడత శిక్షణా తరగతులను బుధవారం నిర్వహించారు. బ్యాలెట్ బాక్సు ఆపరేటింగ్, బ్యాలెట్ పేపర్ల పరిశీలన, పీవో డైరీ నిర్వహణ ముఖ్య ఘట్టాలని వెట్రిసెల్వి వివరించారు. గత ఎన్నికల్లో అనుభవాన్ని జోడించి సజావుగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలన్నారు. మాస్టర్ ట్రైనీ శ్రీనివాస్ ఫణి పీవోలు, ఏపీవోలతో ఓటు వేసే విధానంపై, పోలింగ్ సిబ్బంది నియామకం, పోలింగ్ మెటీరియల్స్, ఎన్నికల సామగ్రి తనిఖీ, పోలింగ్ కేంద్రానికి చేరిన వెంటనే చేయాల్సిన విధులను వివరించారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, జడ్పీ డిప్యూటీ సీఈవో భీమేశ్వర్, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్ పాల్గొన్నారు.

తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నామినేషన్ల ఉపసంహరణ తొలి రోజు బుధవారం ఎవరూ ఉపసంహరించుకోలేదు. 43 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఈ నెల 13వ తేదీ గురువారంతో ముగియనుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులను కేటాయించనున్నారు.

నామినేషన్ ప్రక్రియలో రాజకీయం

రాజమహేంద్రవరం సిటీ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేసిన నామినేషన్ల స్క్రూటీనీలో తొలుత వీర రాఘవరావు డిస్ క్వాలిఫై అయ్యాడని ప్రకటించి, చివర్లో క్వాలిఫై అయ్యారని చెప్పడంపై అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోటీలో ఉన్న తన కుమారుడు సుందర్‌కి, వీర రాఘవరావుకు మధ్య ఓట్లు చీల్చడం కోసమే చేశారని ఆరోపించారు.

విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన.. ఉపాధ్యాయుడి సస్పెన్షన్

ఏలూరు అర్బన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థినులపై అసభ్యకర ప్రవర్తనకు పాల్పడుతున్నట్టుగా ఓ ఉపాధ్యాయునిపై వచ్చిన ఆరోపణలపై స్కూలు హెచ్ఎం, ఎంఈవో, డీవైఈవోలు నిర్వహించిన విచారణలో రుజువుకావడంతో ఏలూరు రూరల్ మండలం సత్రంపాడు జడ్పీ హైస్కూలులో సోషల్‌స్టడీస్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సాల్మన్‌రాజును సస్పెండ్ చేస్తున్నట్టు డీఈవో వెంకటలక్ష్మమ్మ బుధవారం రాత్రి తెలిపారు. గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై పాఠశాలల విద్యార్థినులకు అభయ మహిళా రక్షక బృందం కొద్ది రోజులుగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సత్రంపాడు జడ్పీ హైస్కూలులో అవగాహన కార్యక్రమానికి వెళ్ళినపుడు రెండు సెక్షన్ల విద్యార్థినులు తమపట్ల ఉపాధ్యాయుడు అభ్యంతర కరంగా వ్యవ హరిస్తున్న విషయాన్ని మహిళా పోలీసులకు తెలియజేశారు. స్కూలు హెచ్ఎంకు విద్యార్థినులు తెలియజేస్తున్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళలేదని సమాచారం. ఇదే విష యమై స్థానిక మహిళా పోలీసుస్టేషన్ ఎస్సై డీఈవో కార్యాలయానికి వచ్చి విద్యాధికారికి వివరించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం స్కూలుకు రాగానే టీచరును ఓ గదిలోపెట్టి తాళం వేసినట్టు సమాచారం. ఉద్రిక్తత కొన సాగుతున్న క్రమంలోనే డీఈవో వెంకట లక్ష్మమ్మ ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం హెచ్ఎం శ్రీనివాసరావు, ఎంఈవో డి.వి.రమణ, డీవైఈవో రవిప్రకాష్, మహిళా పోలీసు ఎస్సై మరోదఫా విచారణ నిర్వ హించగా, విద్యార్థినులపై అసభ్యకర ప్రవర్తన నిజమేనని నిర్ధారణైంది. ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయుడు సాల్మన్ రాజును సస్పెండ్ చేస్తున్నట్టు డీఈవో తెలిపారు. సాల్మన్‌రాజు మరో ఏడాదిన్నర కాలంలో ఉద్యోగ విరమణ చేయనుండగా, ఓ ప్రముఖ ఉపాధ్యాయ సంఘానికి రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

ఏలూరు క్రైం : దీనిపై ప్రాథమికంగా విచారణ జరిపిన పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం అతనిని అరెస్టు చేయనున్నట్లు సమాచారం. మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో ఎస్ఐ కాంతి ప్రియ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దేవ స్కూల్ ఉపాధ్యాయుడు వేధింపులపై విచారణ

పెనుగొండ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పెనుగొండ మండలం దేవ హైస్కూలులో విద్యార్థినులను ఒక ఉపాధ్యాయుడు వేధింపులకు గురిచేస్తున్నాడని ఆంధ్ర విద్యార్థి సంఘం ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. నరసాపురం డివిజన్ ఉప ప్రణాళిక అధికారి డి. మురళి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెనుగొండ సీఐ రాయుడు విజయ కుమార్, ఎస్ఐలతో కలిసి బుధవారం పాఠశాలలో విచారణ చేసినట్టు తెలిపారు. ఉపాధ్యాయుడు కొంతదురుసుగా వ్యవహరిస్తాడని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో అలా వ్యవహరించకుండా రాత పూర్వకంగా లెటర్ తీసుకుని ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు.



విచారణకు వచ్చిన అధికారులు

చేపల మేత, మందుల షాపుల్లో తనిఖీలు

రూ.2,20,93,413 విలువ చేసే చేపల మేత, మందులు సీజ్



తనిఖీ చేస్తున్న అధికారులు

భీమవరం క్రైం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): భీమవరం మండలం చినఅమిరం గ్రామంలో చేపల మేత, చేపల మందుల షాపుల్లో విజిలెన్స్ మత్స్యశాఖ, రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లు పి.శివరామకృష్ణ, డి.ప్రసాద్‌కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. శివసాయి ఆక్వా ఫీడ్స్‌లో ఫిషరీస్ లైసెన్స్ లేకుండా చేపల మేత, చేపల మందులు అమ్మకాలు గుర్తించి రూ.1,88,97,176 విలువ కలిగిన 180.925 టన్నుల చేపల మేత, చేపల మందులు సీజ్ చేసినట్టు తెలిపారు. శ్రీ సాయి పవన్ ఆక్వా ఫీడ్స్‌లో ఎటువంటి ఫిషరీస్ లైసెన్స్ లేకుండా చేపల మేతలు, చేపల మందుల అమ్మకాలు గుర్తించి రూ. 31,96,237 విలువ కలిగిన 19.269 టన్నుల చేపల మేత, మందులు సీజ్ చేసినట్టు తెలిపారు. ఏవో జి.మీరయ్య, విజిలెన్స్ ఎస్ఐ సిహెచ్.రంజిత్‌కుమార్, మత్స్యశాఖ అధికారులు ఏడి, భీమవరం సీహెచ్.వెంకటేశ్వరరావు, ఎఫ్‌డివో పి.లావణ్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఆధీకృత ఫిషరీస్ లైసెన్స్‌లు లేకుండా ఎవరైనా చేపల మేతలు, చేపల మందులు వ్యాపారం నిర్వహిస్తే దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

క్షతగాత్రులకు మొదటి గంట గోల్డెర్ అవర్: ఎస్పీ

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మొదటి గంటలో చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడగలమని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిశోర్ అన్నారు. జాతీ య రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగ ంగా ఉపరవాణా కమిషరు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మొదటి గంట సమయం చాలా ముఖ్యమైనదని, దీనిని గోల్డెన్ అవర్ అంటారన్నారు. ఆ సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు రక్షించవచ్చని, క్షతగాత్రున్ని వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళ్ళిన వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి కేసు నమోదు చేయమన్నారు. ప్రాణాలను రక్షించిన వారికి రివార్డులు అందించడం జరుగుతుందని ఎస్పీ చెప్పారు. తదనంతరం డీటీసీ కార్యాలయ ఆవరణంలో ఉపరవాణా కమిషనర్ షేక్ కరీమ్, ఆర్టీవోలు కెఎస్ఎం కృష్ణారావు, ఎండి మదాని, డీఎస్పీ శ్రావణ్‌కుమార్, ఏలూరు రూరల్ ఎస్‌బి సీఐలుతో కలిసి ఆయన మొక్కలు నాటారు.

స్పీకర్ అయన్నపాత్రుడి వ్యాఖ్యలపై గిరిజనుల ఫిర్యాదు

జీలుగుమిల్లి, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): స్పీకర్ అయ్యన్నపాత్రుడు షెడ్యూల్ ప్రాంత చట్టాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆదివాసీలను కించపరుస్తూ మాట్లాడటంపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చెయ్యాలని గిరిజన సంఘాల నాయకులు కోరారు. గిరిజన ప్రాంతంలో ప్రత్యేక ఉద్యోగ చట్టం తేవాలన్నారు. జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో స్పీకర్‌పై కేసు నమోదు చెయ్యాలని ఫిర్యాదు చేశారు. అనంతరం తహసీల్దారు కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్‌వి.రమణకు తమ సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం ఇచ్చారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు పూనెం వెంకటేశ్వరావు, మడకం రమేష్, పండు జగదీష్, పండు ప్రసాద్, తెల్లం ప్రసాద్, తెల్లం రాంబాబు పాల్గొన్నారు.

మద్యం దారి తప్పింది..!



ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న మద్యం సరఫరా చేస్తున్న వ్యాను

ఏలూరు క్రైం/కుక్కునూరు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కొంత మంది మద్యం వ్యాపారులు అక్రమంగా తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింప చేసుకోవడానికి రకరకాల మార్గాలను ఎంచుకుంటున్నారు. ఏలూరు జిల్లాలో ఇద్దరు వ్యాపారులు ఏకంగా ఒక మారుతీ వ్యాను పెట్టి వారే స్వయంగా ఇంటింటికి పాలు సప్లై చేసినట్లుగా మద్యాన్ని విక్రయిస్తున్నారంటే ఇంక ఏవిధంగా వీరు వ్యాపారం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. కొన్ని వీధులకు కేసుల మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. **డోర్ డెలివరీ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో మంగళవారం వైరల్‌గా మారింది.** మొత్తం మీద ఉన్నతాధికారులకు సమాచారం అందడంతో వారి ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.ఆవులయ్య పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఏజెన్సీలోని కుక్కునూరు మండలంలో ఈ వ్యాను వ్యాపారం కొనసాగుతుందని గుర్తించారు. ఆ వ్యానును స్వాధీనం చేసుకున్నారు. **వ్యాన్‌లో ఉప్పేరు మద్యంషాపు నుంచి మద్యం సరఫరా చేస్తున్న చిన్ని రవికుమార్‌ను అరెస్టు**

ఇంటింటికి సరఫరా చేస్తున్న వ్యక్తులపై దాడులు.. అరెస్ట్

చేయడానికి ప్రయ త్నించారు. ఈ క్రమంలో ఆ వ్యక్తి వాహనాన్ని వదిలి తప్పించుకున్నాడు. అతని కోసం గాలింపు చర్యలు చేపడుతున్న ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు. దాడుల్లో పట్టుబడిన బ డుగు నాగేశ్వరరావు నుంచి 12 మద్యం సీసాలు, నంద్రు నరేష్ నుంచి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసులు నమోదు చేశారు.

బెల్ట్‌షాపులపై దాడులు

పెదవేగి మండలంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో దాడి చేసి వేగివాడలో ఒక షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. అతను ఏకంగా తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని గుర్తించారు. ఉంగుటూరు మండలం నారాయణపురంలో ఒక వ్యక్తి బెల్టుషాపు నిర్వహిస్తుండగా ఆ వ్యక్తిని అరెస్టు చేసి అతనికి మద్యం సరఫరా చేసిన షాపు యజమానిపై కేసు నమోదు చేశారు. షాపుల వద్దే లూజు విక్రయాలు జరుపుతున్న ఏలూరులోని ఒక షాపు, భీమడోలులోని ఒక షాపుపై కేసులు నమోదు చేశారు.

ద్విచక్ర వాహనదారుడికి గాయాలు

పెంటపాడు, ఫిబ్రవరి 12(ఆంధ్ర జ్యోతి) : రోడ్డు మలుపు తిరుగుతున్న క్రమంలో ద్విచక్రవాహనదారుడిని టాటా ఏస్ వాహనం ఢీ కొట్టిన సంఘటన బుధవారం ప్రత్తిపాడు గ్రామంలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు గ్రామానికి చెందిన బలగం మాసరయ్య తన దిచక్రవాహనం నుంచి ప్రత్తిపాడు -అలంపురం రహదారి వైపుకు వస్తుండంగా తాడేపల్లిగూడెం నుంచి నిడదవోలు వైపుకు వెళ్తున్న టాటా ఏస్ వాహనం ఇతన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో మాసరయ్యకు గాయాలు కాగా స్థానికులు ఇతడిని తణుకు ఆసుపత్రికి తరలించారు.

638 సెల్‌ఫోన్లు.. బాధితులకు అందజేత



రికవరి చేసిన సెల్‌ఫోన్‌ను బాధిత దివ్యాంగుడికి అందిస్తున్న ఎస్పీ కేపీఎస్ కిశోర్

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మొబైల్స్ పోగొట్టుకున్న వారివి 14వ సారి రికవరీ చేసి అందరికీ తామే స్వయంగా అందిస్తున్నామని జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ చెప్పారు. సెల్‌ఫోన్లను బాధితులకు అందించే కార్యక్రమాన్ని ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా ఫోన్లను వృద్ధులు, దివ్యాంగుల వద్దకు వెళ్ళి అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిశోర్ మాట్లాడుతూ 14వ సారి తాము రికవరీ చేసిన ఫోన్లు 638 మొబైల్స్ అని, వీటి విలువ రూ.76 లక్షల 56 వేలు అన్నారు. ఈ ఫోన్లను ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లా, అంబేద్కర్ కోనసీమ, విశాఖపట్నం, తూర్పుగోదావరి, విజయనగరం, తెలంగాణా, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రదేశాల్లో వినియోగిస్తున్న వారి నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో రెండు వేల 398 ఫోన్లను రికవరీ చేశామని వాటి విలువ నాలుగు కోట్ల 6 లక్షల 39 వేల 684 రూపాయలు విలువ అని చెప్పారు. ఎవరైనా దొంగ ఫోన్లు కొనుగోలు చేసినా, విక్రయించినా ఆ ఫోన్లు వాడినా వారిపై సెక్షన్ 317 భారతీయ న్యాయ సంహిత 2023 చట్ట ప్రకారం మూడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని వివరించారు. ప్రజలు తమ వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఎవరైనా అనుచిత వీడియో కాల్స్ కాని, రకరకాల కాల్స్ చేసినా భయపడవద్దని వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనుమానిత లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. ఎవరైనా ఫోన్లు పోగొట్టుకుంటే సమీప పోలీస్ స్టేషన్‌లో సీఇఐఆర్ పోర్టల్ ద్వారా వెంటనే రిపోర్టు చేయాలని సూచించారు. దొంగిలించబడిన ఫోన్లు రికవరీ ప్రయత్నాలు వేగవంతం చేయడానికి సీఇఐఆర్ పోర్టల్ సహాయ పడుతుందని వివరించారు.

సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు ఖచ్చితంగా అందుకు సంబంధించిన బిల్లులు చూసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కువగా సెకండ్ హ్యాండ్ ఫోన్లను అమ్మిన తరువాత అవి దొంగ ఫోన్లుగా నిర్ధారణ జరిగిన షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు, ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్‌కుమార్, ఏలూరు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఏలూరు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, త్రి టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.

క్రైమ్ కార్నర్



రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పెంటపాడు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. నిడమర్రు మండలం అడవికొలనుకు చెందిన నిమ్మల రాము(28) పనినిమిత్తం తాడేపల్లిగూడెం వచ్చిన ఇతను గణపవరం వెళ్తుండంగా పెంటపాడు కాలేజ్ సెంటర్ సమీపంలో ఇతని ముందు వెళ్తున్న లారీ ఎదుట ఒక వ్యక్తి బియ్యం మూట పాడేయడంతో డ్రైవర్ తన లారీని స్లో చేశాడు. లారీ వెనుక ఉన్న రాము తప్పించే క్రమంలో వెనుక వచ్చిన మరో లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో రాము తీవ్ర గాయాలతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుని తండ్రి త్రిమూర్తులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్వామి తెలిపారు

రెండేళ్ల క్రితమే వివాహం

ప్రమాదంలో మృతిచెందిన రాముకు రెండు సంవత్సరాల క్రితమే వివాహమైనట్లు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం ఇతని భార్య 6 నెలల గర్భిణీ. ఒక్కగాని ఒక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.



ఎస్ఐ కారు దగ్ధం

తాడేపల్లిగూడెం రూరల్ ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి):తాడేపల్లిగూడెం తాలూకా కార్యాలయ సమీపంలో తెల్లవారు జామున ఓ కారు కాలి బూడిదైంది. కియా కంపెనీకి చెందిన ఈ కారు తాడేపల్లిగూడెం పట్టణ ఎస్సైకి చెందినది. ఈ కారును ఎవరైనా దుండగులు తగలబెట్టారా లేక షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మొగల్తూరు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): నరసాపురం సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా ఈ నెల 14న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

చెత్త వేరు చేసేలా చూడండి

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): గ్రామస్థులకు తడి, పొడి చెత్త వేరుచేసేలా అలవాటు చేయాలని ఈవోపీఆర్డీ ఎం. వెంకటేష్ సూచించారు. వీరంపాలెం, కొమ్ముగూడెం గ్రామాల్లో సంపద తయారీ కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. గ్రామాల్లో చెత్త సేకరణ పై పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ బేబి తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో సౌర వెలుగులు : ఆర్డీవో

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సౌర వెలుగులు తక్కువ ఖర్చుతో అందుతాయని ఆర్డీవో ఖతిఫ్ కౌసర్ బానో పేర్కొన్నారు. ఆరుగొలనులో బుధవారం పీఎం సూర్యఘర్ పథకంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పీతల బుచ్చిబాబు, తహసీల్దార్ సునీల్‌కుమార్, ఎంపీడీవో విశ్వనాథ్, విద్యుత్ ఏఈ రామకృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలలో గుడ్ల వినియోగం వద్దు

అత్తిలి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బర్డ్ ఫ్లూ విజృంభించిన దృష్ట్యా అత్తిలి మండలంలో కోడిమాంసం, కోడి గుడ్లు విక్రయించకుండా చర్యలు తీసుకున్నట్లు అత్తిలి తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు. మాంసం, గుడ్లు విక్రయించేవారికి నోటీసులు ఇవ్వడంతో పాటు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో కోడిగుడ్లు వాడకుండా శాఖాహారమే వండాలని ఆదేశించినట్లు తెలిపారు.

'లేహం'పై స్టే స్థానికుల విజయం

తణుకు రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): తేతలిలోని లేహం ఫుడ్ పరిశ్రమను నిలిపివేయాలని హైకోర్టు స్టే ఆర్డరు ఇవ్వడం బాధితులు సాధించిన విజయమని గో సంరక్షణ సమితి నాయకులు పి. సుబ్రహ్మణ్యం, రాంజీలు పేర్కొన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కోర్టు ఆదేశాలను సంబంధిత అధికారులు వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ పరిశ్రమ తమ కార్యకలాపాలు నిలిపివేయడం వల్ల తణుకు ప్రాంతంలోని పర్యావరణం, భూమి, నీరు కలుషితం కాకుండా వుంటాయన్నారు.



చర్చిని ప్రారంభిస్తున్న మోషేనురాజు

క్రీస్తు బోధనలు శాంతి మార్గాలు : మోషేన్

నరసాపురం రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ఎల్‌బీ చర్ల బైనపాలెంలో క్రీస్తు లూథరన్ చర్చిని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు బుధవారం ప్రారంభించారు. క్రీస్తు బోధనలు శాంతికి మార్గాలన్నారు. విప్ నాయకర్ మాట్లాడుతూ క్రైస్తవులంతా కలిసి కట్టుగా చర్చి నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం అర్బన్: వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన కోడే యుగంధర్ సతీమణి విజయలక్ష్మి మోషేన్‌రాజును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

పాఠశాల తరలించవద్దని ఆందోళన

ఆచంట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ఆచంట మండలం వల్లూరు శివారు రాపాకవారిపాలెంలోని ప్రాథమిక పాఠశాలను తరలిస్తామని అధికారులు చెప్పడంతో బుధవారం గ్రామస్థులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. అధికారులు స్పందించి ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.

రేషన్ వ్యాన్ తనిఖీ

నరసాపురం టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మిషన్ హైస్కూల్ సమీపంలో లబ్ధిదారులకు రేషన్ అందిస్తున్న వ్యాన్‌ను బుధవారం సివిల్ సప్లై డీటీ అయితం సత్యనారాయణ తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను పరిశీలించారు. రేషన్ పంపిణీలో వ్యత్యాసాలుంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రెవెన్యూ విస్తృత తనిఖీలు

మొగల్తూరు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మొగల్తూరులోని రైస్‌మిల్లు, గ్యాస్ ఏజెన్సీ, రేషన్ షాపులు, డోర్ డెలివరీ వాహనాలను బుధవారం రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు. తహసీల్దార్ కె.రాజ్ కిషోర్, డిటి సుగుణ సంధ్య స్థానిక లక్ష్మీహరిప్రియ రైస్ మిల్లు, హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీతో పాటు, 9వ నంబరు రేషన్ దుకాణం, ఎండీయూ వాహనం తనిఖీలు చేసి స్టాక్ పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో విస్తృత తనిఖీలు నిర్వహించామని స్టాక్ లో వ్యత్యాసం లేదన్నారు. వీఆర్వో దూసనపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

పోడూరు: పోడూరులోని పలు హోటళ్లను తహసీల్దార్ ఫాజిల్ బుధవారం తనిఖీ చేశారు. హోటళ్లలో గృహోపయోగ సిలిండర్లు వాడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పలు నివాసాలకు వెళ్లి గ్యాస్ వాడకంపైనా, గ్యాస్ సబ్సిడీ సొమ్ము బ్యాంకులో జమ అవుతున్నాయా లేదా అని గృహిణులను ఆరా తీశారు. ఆర్ఐ కందుల రాంబాబు, సివిల్ సప్లయ్ డీటీ నాగదేవి, వీఆర్వోలు చలం, వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఐదు సిలిండర్ల స్వాధీనం



ఆకివీడు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : హోటల్స్, క్యాంటీన్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వినియోగించాలని, గృహావసరాల సిలిండర్లు వినియోగిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ నందూరి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. బుధవారం స్థానిక హోటల్స్‌లో సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి ఐదు గృహావసరాల సిలిండర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఆర్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎరువుల షాపుల తనిఖీ

మొగల్తూరు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): నరసాపురం, మొగల్తూరులో ఎరువుల షాపులను ఏడీఏ అనిల్ కుమారి బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఎంఆర్‌పీ ధరలకే ఎరువులు విక్రయించాలని, మొగల్తూరులోని కనకదుర్గా ట్రేడర్స్, సీతారామ ట్రేడర్స్, సహకార సంఘంలో యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందన్నారు. పైరుకు పురుగుమందులు, కాంప్లెక్స్ ఎరువులు వాడవద్దని సూచించారు. రైతులు విధిగా ఈక్రాప్ నమోదు, యూనిక్ ఐడీ పొందితేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు.

అసౌకర్యాల మధ్యే జీవనం

- గతుకుల రోడ్డు
- సన్నటి పురాతన వంతెన
- గృహ నిర్మాణాలకు మెటీరియల్ తెచ్చేదెలా..?
- శేరేగూడెం- ఉప్పరగూడెం గ్రామస్థుల పాట్లు





సన్నటి పురాతన వంతెన.. (ఇన్‌సెట్) రాళ్లు తేలిన రహదారి

పాలకోడేరు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): గరగపర్రు పంచాయతీ పరిధిలో ఉన్న శేరేగూడెం-ఉప్పరగూడెం గ్రామస్థులకు అన్నీ కష్టాలే. వందల సంవత్సరాల నుంచి శేరేగూడెం-ఉప్పరగూడెం గ్రామాలు విసిరేసినట్టుగా ఇటు గొల్లలకోడేరు గ్రామం నుంచి అటు గరగపర్రు గ్రామం నుంచి వెళ్ళాలంటే సుమారు 3 కిలోమీటర్ల మేర పంటబోదె, పంటపొలాల మధ్య ఉన్న కంకర రహదారే వీరికి దిక్కు. శేరేగూడెం-ఉప్పరగూడెం ప్రాంతాల్లో సుమారు 1500 మంది జీవిస్తున్నారు. వీరికి ప్రధాన రహదారి ఇదే. రాత్రయితే ఇద్దరు ముగ్గురు కలిసి వెళ్ళాల్సిందే. చిమ్మ చీకటి, పాముల భయంతో బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగించాల్సిందే. దీనికి తోడు సుమారు 30 ఏళ్ల క్రితం ఉండి పంట కాలువపై చిన్న బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. ఈ బ్రిడ్జి మీద బైక్‌లు, చిన్న ఆటోలు మాత్రమే ప్రయాణం చేసేందుకు అవకాశం ఉంటుంది. వీరు గృహాలు నిర్మించుకోవాలన్నా, దాని కోసం సిమెంట్, ఇసుక, కంకర తీసుకువెళ్ళాలంటే అటు ఉండి నుంచి మహదేవపట్నం మీదుగా ప్రయాణం సాగించాలి. నాయకులు మారినా తమ బతుకులు మారడం లేదని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు.

బ్రిడ్జి నిర్మించాలి



ఉప్పరగూడెం వెళ్ళాలంటే రాత్రయితే ఒంటరిగా ప్రయాణం చేయలేం. రహదారి బాగోకపోవడంతో వర్షం వచ్చినప్పుడు నరకయాతన. బ్రిడ్జి సదుపాయం లేక ఏదైనా తీసుకువెళ్ళాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు, నాయకులు స్పందించి రహదారి నిర్మించి, బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి.

-గుత్తుల శ్రీనివాసరావు ఉప్పరగూడెం



తాడేపల్లిగూడెంలో కరపత్రాలు అందిస్తున్న బొబ్బి



భీమవరంలో బూత్ ఇన్‌చార్జిల సమావేశం



నరసాపురంలో ప్రచారం చేస్తున్న నాయకర్, షరీఫ్

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

- ఎమ్మెల్యే ఆరిమిల్లి
- రాజశేఖరాన్ని గెలిపించాలని కూటమి శ్రేణుల ప్రచారం

అత్తిలి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోరుతూ అత్తిలిలో ఆయన ప్రచారం నిర్వహించారు. హామీ మేరకు త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం ముందుకు వెళుతోందని చెప్పారు. రాజశేఖరాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నరసాపురం టౌన్: రాజశేఖరంను భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం విప్ నాయకర్, ప్రభుత్వ సలహాదారు షరీఫ్ కోరారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, కార్యాలయాలు, ఆస్పత్రుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్ని దశల వారిగా నేరవేరుస్తోందన్నారు. మండలంలోని లక్ష్మణేశ్వరం, సారవ గ్రామాల్లో టీడీపీ ఇన్‌ఛార్జి రామరాజు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ ప్రచారం నిర్వహించారు.

తాడేపల్లిగూడెం అర్బన్: కూటమితోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి అన్నారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో పట్టభద్రులను కలసి రాజశేఖరంను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కరపత్రాలను పంపిణీ చేశారు. పట్నాల రాంపండు, పద్మనాభుని మురళి తదితరులు పాల్గొన్నారు.

భీమవరం అర్బన్: రాజశేఖరం విజయానికి కృషి చేయలని మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు జగదీశ్వర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు కోరారు. భీమవరం పట్టణంలో బూత్ ఇన్‌చార్జిల సమావేశం నిర్వహించారు. బూత్ ఇన్‌చార్జి ప్రతీ ఓటరును కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించాలన్నారు. పార్టీ నాయకులు, బూత్ ఇన్‌చార్జిలు పామర్తి వెంకటరామయ్య, కోళ్ల అబ్బులు, బుజ్జిరాజు, ఉప్పులూరి చంద్రశేఖర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పెనుమంట్ర: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు కొంకర్తి లక్ష్మీనారాయణ ఓటర్ ను కలిసి అభ్యర్థించారు. బుధవారం పెనుమంట్ర, పొలమూరు గ్రామాల్లో కూటమి నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆచంట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీపరిశీలకుడు రుద్రరాజు వెంకటరామరాజు, పి వివేక రామవేంద్రరాజు తదితరులు ఉన్నారు.

మొగల్తూరు: రాజశేఖరంను గెలిపించాలని కోరుతూ బుధవారం మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు కలిదిండి కుమార్‌బాబు, మామిడిశెట్టి సత్యనారాయణ, పాలా రాంబాబు, కత్తిమండ ముత్యాలరావు, బొల్లా చంటి, పంపన భగవాన్, జనసేన నాయకులు లక్కు బాబి, ముక్కు పుల్లయ్య నాయుడు, దేశంశెట్టి శ్రీను, మెండి రాజేష్, కొప్పాడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి: రాజశేఖరాన్ని గెలిపించాలని పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర కోరారు. మండలంలోని బూరుగుపల్లి, మట్లవానిచెరువు, కంచుస్తంభంపాలెం గ్రామాల్లో ఆయన కూటమి నాయకులతో కలసి బుధవారం ప్రచారం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పెద్దిరాజు, బోణం నాని, ఉన్నమట్ల కబర్ది తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు అర్బన్: రాజశేఖరంను గెలిపించాలని టీడీపీ నియోజక వర్గ పరిశీలకుడు పెచ్చెట్టి చంద్రమౌళి కూటమి నాయకులతో కలిసి బుధ వారం మున్సిపల్ కార్యాలయం, గరల్స్ హైస్కూల్, ఎంఎంకెఎస్‌ఎం హైస్కూల్, ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలు, సచివాలయాల్లో ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, జీవీ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, జనసేన నేత గోపీ, బీజేపీ నాయకుడు కపర్థి తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు: రాజశేఖరంను గెలిపించాలని టీడీపీ మండలాధ్యక్షుడు మోటుపల్లి రామవర ప్రసాద్ అన్నారు. మండలంలో సుమారు 2050 మంది ఓటర్లను ఆయా వార్డులకు సంబంధించిన ఇన్‌చార్జిలు కలిసి ఓట్లను అభ్యర్థించారు. టీడీపీ పట్టణ కార్యదర్శి గంధం ఉమా, వార్డు కౌన్సిలర్ కిమిడి అరుణకుమారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు రూరల్: మండలంలోని అయిభీమవరం, చెరుకుమిల్లి, మందపాడు గ్రామాలలో రాజశేఖరంను గెలిపించాలని కూటమి నాయకులు ప్రచారం చేశారు. అయిభీమవరం, చెరుకుమిల్లి, మందపాడు గ్రామాల్లో 171 పట్టభద్రుల ఓట్లు ఉన్నట్లు వారు తెలిపారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నౌకట్ల రామారావు, జంపన రాజ్యంరాజు, మీసాల రవి, కనుమూరు రామకృష్ణరాజు, జన్నుగోపి, నాగరాజు, బచ్చు సరళ, బొర్రా సుజాత, బత్తుల శ్యామల, రంభ శివ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పితాని

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పెనుగొండ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పెనుగొండ మండలం వడలి గ్రామానికి చెందిన ఇద్దరికి సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ బుధవారం అందజేశారు. గ్రామానికి చెందిన నల్లి సత్యనారాయణకు రూ.2,58,822 లు, తమ్మినీడి జయ ప్రకాష్‌కు 45 వేలు చెక్కులను కూటమి నాయకుల సమక్షంలో అందజేశారు. లబ్ధిదారులు పితానికి కృతజ్ఞతలు తెలిపారు.



రక్తదాతలకు సర్టిఫికెట్లు ఇస్తున్న డీపీటీవో

రక్త దానం ప్రాణదానంతో సమానం

భీమవరం టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా ప్రజా రవాణాధికారి ఎన్‌వీఆర్ ప్రసాద్ అన్నారు. బుధవారం బస్ కాంప్లెక్స్‌లో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేసేందుకు ఇతర డిపోల నుంచి కార్మికులు రావటం అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందించారు. డీఎం సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గృహ నిర్మాణ సంస్థ పీడీ

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

నరసాపురం రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని గృహ నిర్మాణ సంస్థ పీడీ హరిహరనాథ్ అన్నారు. సంస్థ డివిజన్ కార్యాలయంలో నరసాపురం, పాలకొల్లు నియోజకవర్గాల పరిధిలోని సంస్థ డీఈఈ, ఏఈఈలతో గృహ నిర్మాణాలు, కాలనీ ఇళ్ళ పురోగతిపై సమీక్షించారు. లబ్ధిదారులను కలిసి నిర్మాణాలు పూర్తి చేసే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. నరసాపురం, పాలకొల్లు, సబ్ డివిజన్‌ల డీఈఈలు రామాయణం త్రిమూర్తులు, పి.వెంకటేశ్వరరావు, ఈఈ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మత్స్యపురిలో రైతు రిజిస్ట్రీని పరిశీలిస్తున్న జేసీ

రైతు రిజిస్ట్రీని సద్వినియోగం చేసుకోండి

భీమవరం టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన రైతు రిజిస్ట్రీని సద్వినియోగం చేసుకోవాలని జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మత్స్యపురిలో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. రైతులు జవ్వాది విష్ణుమూర్తి, జవ్వాది నాగవేణికి స్వయంగా రిజిస్ట్రేషన్ చేసి గుర్తింపు నెంబరును జేసీ అందజేశారు. ఈ-పంట నమోదు చేసిన వాటిలో కొన్ని సర్వే నెంబర్లను క్షేత్రస్థాయిలో జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.త్వరితగతిన రీసర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు సీహెచ్. శ్రీనివాస్, తహసీల్దార్ రామాంజనేయులు, మండల వ్యవసాయ అధికారి బిన్నీ బాబు, సర్పంచ్ శాంతి ప్రియ తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ ఆక్వా రైతులను సత్కరిస్తున్న దృశ్యం

ఆక్వా రైతులకు అవగాహన సదస్సు

గణపవరం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మేలైన యాజమాన్య పద్ధతులతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఆక్వాకల్చర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ అమరనేని రవికుమార్ సూచించారు. బుధవారం గణపవరంలో జరిగిన ఆక్వా టెక్నికల్ నాలెడ్జ్ సిరీస్-2025 రొయ్య రైతుల అవగాహన కార్యక్రమంలో ఫెడోరా ఫీడ్ సీవోవో ఎం.దిలీప్ కుమార్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ నీరు, మట్టి, సీడ్, ఫీడ్ విషయంలో నాణ్యతా ప్రమాణాల పాటించాలన్నారు. అనంతరం రైతులతో చర్చా కార్యక్రమం జరిగింది. ఆదర్శ రైతులు వేగిరెడ్డి యుగంధర్, పత్స మట్ల రంగరాజు, పొత్తూరి బెనర్జీ ప్రసాద్, పొత్తూరి లోకేష్ వర్మ తదితరులు 20 మంది ఆదర్శ రైతులను టెక్నికల్ నాలెడ్జ్ సిరీస్-2005 కమిటీ సభ్యులు సత్కరించారు. ఎం.ప్రసాద రావు, పి.శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ జి.వెంకట్, పలు కంపెనీల ప్రతినిధులు, డీలర్లు పాల్గొన్నారు.



తాళ్ళకోడులో పట్టాల తనిఖీ

ఆకివీడు రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కుప్పనపూడి పంచాయతీ తాళ్ళకోడులో ఇళ్ళస్థల పట్టాల తనిఖీని రెవెన్యూ అధికారులు చేపట్టారు. 2005లో సేకరించిన 74 ఎకరాలలో సుమారు 3500 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందజేశారు. కొందరు ఇళ్లు నిర్మించుకోగా, చాలా మంది నిర్మాణాలు చేపట్టలేదు. అయితే కొన్ని ఇళ్లు చేతులు మారాయని, క్రయవిక్రయాలు జరిగాయని, అనర్హులకు అందజేశారన్న ఆరోపణలు మేర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి రోజు 100 మంది లబ్ధిదారులు వివరాలు తనిఖీ చేసినట్లు తెలిపారు. ఆధార్ కార్డు, పట్టా, యజమాని వివరాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దారు వెంకటేశ్వరరావు, డీటీ ఫారూక్, ఆర్ఐ ఆంజనేయులు, వీఆర్వోలు పాల్గొన్నారు.



కేశవస్వామి వారి పల్లకి మోస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి

ఘనంగా పుష్పయాగోత్సవం

తణుకు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కేశవస్వామి ఆలయంలో బుధవారం రాత్రి శ్రీ పుష్పయాగోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకిని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారికి పూజలు చేసినట్లు చెప్పారు. అనంతరం ఆరిమిల్లి దంపతులకు అర్చకులు తాంబూలం అందజేశారు. కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

గోగులమ్మ తీర్థం

తణుకు రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): తేతలిలో గోగులమ్మ తీర్థం బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి జాతర మహోత్సవం, బుధవారం అమ్మవారి తీర్థం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆలయానికి వెండి విరాళం

పెనుగొండ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): వడలి గ్రామదేవత మండాలమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా వెండి వస్తువుల తయారీకి రూ. 25 వేల విలువైన వెండి బిస్కెట్స్‌ను కైకలూరు గ్రామానికి చెందిన వెన్నెల రాంబాబు దంపతుల కుమారులు సాయి పవన్, సాయి హర్ష అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

యలమంచిలి: మండలంలోని మేడపాడు గ్రామం కాలనీలోని రామాలయం వార్షికోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన చేపట్టారు. కమిటీ సభ్యులు కామిశెట్టి శ్రీనివాస్, చింతలపూడి సూరిబాబు, గంధం శ్రీనివాస్, కొప్పిశెట్టి నాగరాజు, వీరాజీ, పి.సుబ్రహ్మణ్యం, గంట సూరిబాబు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సత్తెమ్మకు ఎమ్మెల్యే ధర్మరాజు సతీమణి పూజలు

ఉండి: సత్తెమ్మవారిని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సతీమణి వసంతకుమారి బుధవారం దర్శించుకున్నారు. బుధవారం ఉంగుటూరు నుంచి పెదపుల్లేరుకు బంధువులు, స్నేహితులతో విచ్చేసి పూజలు చేశారు.

భీమవరం టౌన్:మాఘ పౌర్ణమి సందర్భంగా మెంటేవారి తోటలోని బాల త్రిపుర సుందరి అమ్మవారికి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన కూనపరెడ్డి హృషికేశ్ దంపతులు పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

విద్యాలక్ష్మిగా మావుళ్లమ్మ



మావుళ్ళమ్మ అమ్మవారి వార్షిక మహోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారిని విద్యాలక్ష్మిగా అలంకరించారు. ఆలయ ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జున శర్మ సంప్రోక్షణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

గస్తీ నిర్వహిస్తాం

కాలనీ వాసులకు పోలీసుల భరోసా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆకివీడు రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): దొంగల భయంతో బెంబేలెత్తుతున్న తాళ్ళకోడు కాలనీ వాసులకు ఆకివీడు పోలీసులు ధైర్యం చెప్పారు. 'ఆంధ్రజ్యోతి'లో దొంగలు బాబోయ్ దొంగలు శీర్షికన బుధవారం ప్రచురితమైన కథనానికి ఎస్ఐ నాగరాజు, పోలీస్ కానిస్టేబుళ్లతో కలసి కాలనీని సందర్శించారు. కాలనీ వాసు లతో మాట్లాడి గస్తీ తిరుగుతామని, కొత్తవారు అనుమా నాస్పదంగా తిరుగుతుంటే వెంటనే తమకు తెలియ జేయాలని కోరారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సత్యేంద్ర దాస్ మృతికి మంత్రి సంతాపం

భీమవరం టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : అయోధ్య రామ మందిర ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్ మృతి పట్ల కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలన్నారు.

రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి

ఆచంట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతి రైతుకు ఒక గుర్తింపు సంఖ్యను ఇవ్వాలన్న ఆదేశాల మేరకు రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలు ద్వారా తమ పేరు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగరాజు కోరారు. బుధవారం స్థానిక రైతు కేంద్రం వద్ద విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి అనంతరం రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టా దారు పాసు పుస్తకం, లింక్ అయిన ఫోన్ నెంబరు వంటి వివరాలు తీసుకుని సమీప రైతు సేవా కేంద్రాలకు వెళ్ళి వివరాలు నమోదు చేసుకోవాలని అప్పుడే పథకాలు అందుతాయన్నారు.

హోటళ్లలో తనిఖీలు

ఆచంట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చికెన్ సంబంధిత ఆహారాన్ని విక్రయించవద్దని తహసీల్దార్ జి. కనకరాజు అన్నారు. బుధవారం ఆచంటలో పలు భోజన హోటల్స్‌ను తనిఖీచేసి నిర్వాహకులకు చికెన్ వంటకాలు నిషేధించాలని సూచించారు. అలా గే చికెన్ దుకాణా దారులు కూడా చికెన్ అమ్మకాలు నిషేధించాలని సూచించారు. వీఆర్‌వో సీతారామ్ పాల్గొన్నారు.



ఫర్నిచర్ బహూకరిస్తున్న సంధ్య మెరైన్స్ ప్రతినిధి

పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

యలమంచిలి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కాజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పాలకొల్లు సంధ్య మెరైన్స్ సంస్థ ఎండీ కె.ఆనంద్ రూ.50 వేల విలువైన ఫర్నిచర్‌ను బహూకరించారు. సంస్థ హెచ్.ఆర్. పి.ఏడుకొండలు 2 ఐరన్ బీరువాలు, 8 ఐరన్ కుర్చీలను హెచ్.ఎం. ఆలీకి అందజేశారు. వసుధ కన్వీనర్ బుద్దరాజు పాల్గొన్నారు.

దివ్యాంగుల హర్షం

భీమవరం క్రైం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల రైల్వే పాస్‌లను ఆన్‌లైన్‌లో సౌకర్యం కల్పించడం పట్ల శ్రీ విజ్ఞాన వేదిక, భీమవరం దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు హర్షం ప్రకటించారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ ఆవరణలో జరిగిన సమావేశంలో అధ్యక్షులు కందుల సురేష్, సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 58 వేల మంది దివ్యాంగులు ఉన్నారని, దివ్యాంగుల రైల్వే పాస్‌లను నేరుగా స్టేషన్‌లలో కాకుండా ఆన్‌లైన్‌లో రైల్వే శాఖ వెబ్‌సైట్ ద్వారా పొందేలా ఏర్పాటు చేయడం ఆనందదాయకమని అన్నారు.

ఆక్వా చెరువుల వేలం వాయిదా

ఆకివీడు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఆలయాలకు సంబంధించిన ఆక్వా చెరువులు ఈ నెల 24కు వాయిదా వేసినట్టు ఈవో వీఎస్ఎన్ రాజు అన్నారు. భీమేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి 15.06 ఎకరాలు, మదనగోపాలస్వామి ఆలయానికి చెందిన 16.01ఎకరాలు బుధవారం బహిరంగ వేలం నిర్వహించగా ఎవరూ పాడుకోకపోవడంతో ఈ నెల 24కు వాయిదా వేసినట్టు తెలిపారు.

ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం

భీమవరం టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): చర్మ సంబంధిత సమస్యలపై ముందస్తుగా గుర్తిస్తే నయం చేసుకోవడంతో పాటు ఇతరులకు వ్యాప్తి చెందకుండా చూడవచ్చని డాక్టర్ ప్రియాంక వర్మ అన్నారు. భీమవరం జెపి రోడ్డులోని ప్రియాంక చర్మ వ్యాధుల ఆసుపత్రిలో ఉచిత చర్మ వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. వంద మందిలో 30 మందికి చర్మ వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. అనంతరం 120 మందికి ఉచితంగా చర్మ పరీక్షలను నిర్వహించారు. డీటీడీసీ బాబు పాల్గొన్నారు.



జిల్లా ట్రెజరీ అధికారి గణేష్‌కు వాకర్స్ సత్కారం

వాకర్స్ అసోసియేషన్ సమావేశం

భీమవరం అర్బన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): భీమవరం ఏడవ వార్డులోని మారుతీ నగర్ కాలనీలోని పార్కులో మారుతీ నగర్ వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. వాకింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న జిల్లా అధికారి గణేష్‌ను సత్కరించారు. కాలనీలో సమస్యలపై చర్చించారు. సంఘ అధ్యక్షులు కామన నాగేశ్వరరావు, పి.రామ్మోహనరావు, సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలల పునఃవ్యవస్థీకరణపై అపోహలు వద్దు : ఎంఈవో

ఆచంట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల పునఃవ్యవస్థీకరణ పై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు అపోహలకు గురి కావద్దని ఎంఈవో ఉషారాణి ఒక ప్రకటనలో కోరారు. పంచాయతీ ఎస్ఎంసీ కమిటీ సభ్యుల తీర్మానం అనుసరించి మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.